క్లుప్తంగా

నేడు అంతరిక్షంపై అవగాహన

చిల్లకూరు : వరల్డ్ స్పేస్ వీక్ సందర్భంగా శుక్రవారం మండలంలోని చింతవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంతరిక్షంపై అవగాహన కల్పించేలా ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు శివసుబ్రమణ్యం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ శ్రీహరి కోట షార్ సిబ్బంది ఆధ్వర్యంలో అంతరిక్షంలో జరిగే విశేషాలపై ప్రదర్శన నిర్వహించనున్నట్లు వివరించారు. ఇతర పాఠశాలల విద్యార్థులు సాయంత్రం 5 గంటలలోపు ప్రదర్శనకు హాజరు కావచ్చని వెల్లడించారు.

సాయినాథునికి ప్రత్యేక పూజలు


భక్తులకు అన్నదానం చేస్తున్న దాతలు

ఓజిలి: మానమాల గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు కాగడా హారతి సమర్పించి, అభిషేకాలు చేపట్టారు. సాయిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పసుపులేటి శ్రీహరి–కల్యాణి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అనంతరం 200 మంది భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి సాయినాథునికి కనులపండువగా పల్లకీ సేవ జరిపించారు. నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

అక్రమ మైనింగ్‌పై మెరుపుదాడులు


స్వాధీనం చేసుకున్న వాహనాలు

సైదాపురం: అక్రమ మైనింగ్‌పై పెరుమాళ్లపాడు గ్రామంలో గురువారం అటవీ, రెవెన్యూ, మైనింగ్ అధికారులు మెరుపుదాడులు చేపట్టారు. అక్రమ ఖనిజ సంపద కోసం తవ్వకాలు సాగిస్తున్న నాలుగు ప్రొక్లెయిన్లను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆపై వాటిని రెవెన్యూ, మైనింగ్, పోలీసులకు అప్పగించారు.

ఎన్‌బీకేఆర్‌తో ఒప్పందం


మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఐఎస్టీతో మేనకూరు సెజ్‌లో ఉన్న జపాన్‌కు చెందిన మేడిన్(టీ అండ్‌డీ) ఇండియా సంస్థ నైపుణ్య బదలాయింపుపై అవగాహన కుదిరింది. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కంపెనీ ఎండీ కోయమమోటో, డైరెక్టర్ ఆపరేషన్స్ టకాయుకీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ జపాన్ సంస్థతో కుదిరిన ఒప్పందం ద్వారా విద్యార్థులకు సంస్థ ప్రతినిధులు ఆరునెలల పాటు శిక్షణ ఇచ్చి జపాన్, సింగపూర్‌లోని తమ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక


విద్యార్థులతో టీచర్లు

సూళ్లూరుపేట రూరల్: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు మండలంలోని కోటపోలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పీ.దివ్యశ్రీ., కే.శ్రావణ్‌కుమార్ ఎంపికై నట్టు హెచ్‌ఎం చంద్రజిత్ యాదవ్ గురువారం తెలిపారు. ఇటీవల నెల్లూరులో జరిగిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అండర్–14 బాలికల విభాగంలో త్రోబాల్ నందు దివ్యశ్రీ, బాలుర విభాగంలో వాలీబాల్ నందు శ్రావణ్‌కుమార్ ప్రతిభకనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్‌ను ఆయన అభినందించారు.

దివ్యాంగులకు నిత్యావసరాలు


దివ్యాంగులకు సరుకులు అందిస్తున్న క్లబ్ సభ్యులు

గూడూరురూరల్ : పట్టణంలోని వీరభద్రస్వామి ఆలయంలో గురువారం ఇన్నర్‌వీల్ క్లబ్, ఆంధ్ర మహిళా మండలి వారి సహకారంతో రెడ్ సంస్థ వారు 37 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం గోకర్ణ మునికృష్ణయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జయజ్యోతి రూ.5 వేలు అందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జానా సుధీర్, డాక్టర్ రోహిణి ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షుడు విష్ణువందన, కార్యదర్శి శశిరేఖ, మహిళ మండలి అధ్యక్షులు, జమునమ్మ, కార్యదర్శి స్నేహలతారెడ్డి, ఎస్.లక్ష్మీ, ఉషా పాల్గొన్నారు.

కండలేరులో 11.720 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.720 టీఎంసీల నీరు నిల్వ ఉన్న ట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల చొప్పున నీరు విడుదలచేస్తున్నట్లు వెల్లడించారు.

వేప మండల చలువ పందిరి నీడన కొలువైన పోలేరమ్మతల్లిని దర్శించుకుని భక్తులు తన్మయత్వం చెందారు. అద్భుత దివ్య తేజస్సుతో అలరారుతున్న అమ్మ ప్రతిమను కనులారా వీక్షించి పరవశించారు. విశేష పూజల నడుమ విరాజిల్లుతున్న శక్తిస్వరూపిణి కటాక్షం పొంది తరించారు. పెద్దసంఖ్యలో ప్రముఖులు తరలివచ్చినా.. సామాన్యులకే పెద్దపీట వేసిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయడంపై ప్రశంసలు కురిపించారు.

పరిపూర్ణం.. పోలేరమ్మ వైభవం

- వెంకటగిరి జాతరకు పోటెత్తిన భక్తులు
- వేకువ నుంచే అమ్మ దర్శనానికి బారులు
- సామాన్యులకు పెద్దపీట వేస్తూ ఏర్పాట్లు
- తల్లి సేవకు తరలివచ్చిన ప్రముఖులు


అశేష భక్తజనసందోహం నడుమ పురవీధుల్లో ఊరేగుతున్న పోలేరమ్మతల్లి

సైదాపురం/వెంకటగిరి రూరల్ : పోలేరమ్మ తల్లి జాతరకు విచ్చేసిన భక్తులతో గురువారం వెంకటగిరి కిక్కిరిసిపోయింది. మెట్టింటి నుంచి బయలుదేరిన అమ్మవారిని ఆలయం వద్ద వేపమండలతో ఏర్పాటు చేసిన చలువపందిరి కింద నిలుపు చేశారు. వేకువ జాము నుంచే అమ్మను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ, వీఐపీ పాసును రద్దు చేశారు. ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేసి ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా ప్రతి ఒక్కరూ సులభతరంగా పోలేరమ్మను దర్శించుకునేలా చర్యలు చేపట్టారు. క్యూలోని భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం అందజేశారు.

దర్శనానికి టికెట్లు

గతంలో పోలేరమ్మ జాతర సమయంలో వీఐపీల తాకిడి అధికంగా ఉండేది. దీంతో భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడేవారు. అయితే ఈ పర్యాయం వీఐపీలకు ప్రాధాన్యత తగ్గించారు. ప్రముఖులు సైతం రూ.500, రూ.200 టికెట్లు కొనుగోలు చేసి దర్శనానికి వెళ్లేలా చర్యలు చేపట్టారు. వెంకటగిరి రాజాల సలహాలు సంప్రదింపులతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సంప్రదాయాలకు అధిక ప్రాధాన్యమిచ్చారు.

అమ్మవారి సేవలో ప్రముఖులు

పోలేరమ్మను దర్శించుకునేందుకు పలువురు ప్రముఖులు విచ్చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్‌చక్రవర్తి, మేరిగ మురళీధర్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి తదితరులు అమ్మవారిని సేవించుకున్నారు. వారిని వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. జాతర ఏర్పాట్లను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఢిల్లీ బాబు, నేతలు కృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నక్కా కోటేశ్వరరావు పర్యవేక్షించారు.



అమ్మ దర్శనానికి క్యూలో వెళుతున్న భక్తులు



భక్తులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని సత్కరిస్తూ..


పోలేరమ్మ దర్శనానికి వెళుతున్న ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి


ఆలయ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న నేదురుమల్లి

మణిపూర్ బాధితులకు పాస్టర్ల సాయం


పాస్టర్లను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

గూడూరురూరల్ : మణిపూర్ అల్లర్లలో నిరాశ్రయులైన క్రైస్తవులకు గూడూరు ప్రాంతంలోని పాస్టర్లు సాయం అందించడం అభినందనీయమని పాస్టర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఊలా రవికుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని చర్చి వీధిలోని క్రైస్తవ ప్రార్థన మందిరంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడ విరాళాలను సేకరించి మణిపూర్‌కు వెళ్లి బాధితులకు అందజేయడం శుభపరిణామన్నారు. ఆదర్శనీయమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాస్టర్లు డి.శరత్‌బాబు, నెల్సన్, కె.రవి, ఎం.రవిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేసన్ కార్యదర్శి మండే రవికుమార్, అబ్రహాం, కేపీ లూథర్‌బాబు, పాల్ మనోహర్, మైఖేల్, యేసురత్నం, రమణయ్య, సుధీర్‌జాషువా, కిషోర్‌కుమార్, టీజే మార్క్ పాల్గొన్నారు.

పరామర్శ

పెళ్లకూరు : మండలంలోని జీలపాటూరులో ఇటీవల మృతి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుంటపూడి చెంగయ్య నివాసానికి జెడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా గురువారం వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, మధు, చెంగయ్య, శ్రీనివాసులు, రమణయ్య, రాజా, కృష్ణయ్య, శామ్యూల్ పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌కు రూ.2లక్షల మంచాల వితరణ


విద్యార్థులతో మాట్లాడుతున్న దాత గౌరీశంకర్

తడ : స్థానిక బీసీ బాలుర వసతిగృహానికి చాగణం లలితమ్మ, భాస్కర్‌రావు మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సీహెచ్ గౌరీశంకర్ గురువారం రూ.2లక్షల విలువైన మంచాలు వితరణగా అందించారు. ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చేలా ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని అధిగమించేందుకు చిత్తశుద్ధితో చదువుకోవాలని కోరారు. అనంతరం హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు. నిర్వాహకుల విన్నపం మేరకు మోటారు పైపులైను సమకూర్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.రఘురెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత శశికుమార్, ట్రస్ట్ సీఈఓ సీతారామయ్య, వార్డెన్ రవికుమార్ పాల్గొన్నారు.

‘సురక్ష’తో సువర్ణాధ్యాయం


మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్ : వైద్య చరిత్రలోనే సురక్ష కార్యక్రమంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణాధ్యాయం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని ఎల్‌ఏ సాగరం అర్బన్ హెల్త్ క్లినిక్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. అనంతరం వైద్య శిబిరంలో ఆయన పరీక్షలు చేయించుకున్నారు. పలువురు రోగులకు మందులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీపీ ధనలక్ష్మి వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, నాయకులు మాధవరెడ్డి, జయరామయ్య, మల్లికార్జునరెడ్డి, సిద్ధయ్య, సీహెచ్ కుమార్ పాల్గొన్నారు.

గూడూరురూరల్ : ప్రజలందరి ఆరోగ్య రక్షణకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని జీఎస్ఆర్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోడూరు కల్పలత , నాయకులు వినీష్, అల్తాఫ్, నరసయ్య, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

చిట్టమూరు : మండలంలోని చిల్లమూరు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యులు వెంకటయ్య, సర్పంచ్ విజయులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు వంకా రమణయ్య, రామాంజనేయులు, చెంచయ్య, సుబ్బయ్య, సంచి మల్లికార్జున, బీజీకేపాళెం సర్పంచ్ మణి, ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్, వైద్యులు రీమా, ప్రీతి పాల్గొన్నారు.

చిల్లకూరు: మండలంలోని ఓడూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్‌రా వు సందర్శించారు. కంటి వెలుగు కింద పలువురికి కళ్లజోళ్ల పంపిణీ చేశారు. సర్పంచ్ నాగిశెట్టి శారదమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీన య్య, పార్టీ మండల మాజీ కన్వీనర్ పరంధామరెడ్డి, రైతు మండలి అధ్యక్షుడు ఓడూరు బాలకృష్ణారె డ్డి, నాయకులు వెదనపర్తిమనోజ్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.


గూడూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

సైదాపురం : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మండలంలోని ఊటుకూరు ఉన్నత పాఠశాలలో సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పెంచలయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైద్యులు జనార్ధన్, శ్రీధర్ పాల్గొన్నారు.

రాపూరు : మండలంలోని పంగిలి గ్రామంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరమణారెడ్డి,పెంచలయ్య, మధురెడ్డి, ఎంపీడీఓ అప్పాజీ, తహసీల్దార్ ప్రసాద్, వైద్యులు సూర్యధర్మేంద్ర, అంజలి, నర్మదాదేవి, రాజకుమారి పాల్గొన్నారు.

ఓజిలి : మండలంలోని కురుగొండ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష కింద పలువురు రోగులకు చికిత్సలందించారు. మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ రజనీకాంత్, సర్పంచ్ శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, నేతలు గెడి వేణురెడ్డి, ఆరణి కోటిరెడ్డి, వైద్యాధికారి డానియల్ రాజు, ఫార్మాసిస్ట్ కుమార్ పాల్గొన్నారు.

తడ : మండలంలోని పెరియవట్టులో సురక్ష వైద్యశిబిరంలో రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ కె.రఘురెడ్డి పాల్గొన్నారు.

నేడు దిగువచావలిలో..

పెళ్లకూరు : మండలంలోని దిగువచావలి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేష్‌బాబు గురువారం తెలిపారు.

ఉపాధ్యాయులకు సత్కారం


టీచర్లను సన్మానిస్తున్న ట్రస్టీలు

చిట్టమూరు : మల్లాం జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను గురువారం దువ్వూరు హనుమంతరామిరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. దువ్వూరు శేషురెడ్డి, దువ్వూరు రామరాఘవరెడ్డి, , దువ్వూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ తమకు చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పించిన కరణం వెంకటాచలం జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఎంఈఓ బీవీ కృష్ణయ్య, విద్యా కమిటీ చైర్మన్ శివకుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, భూపయ్య, ఉపాధ్యాయులు శేఖర్, వెంకటయ్య, గ్రామ పెద్ద మధురెడ్డి పాల్గొన్నారు.

గురుకులం విద్యార్థినుల ప్రతిభ

రాపూరు: మండలంలోని కండలేరు గుకుల పాఠశాల విద్యార్థినులు వివిధ ఆటల్లో ఉత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ భారతి, వైస్ ప్రిన్సిపల్ రుక్మిణీదేవి తెలిపారు. వారు మాట్లాడుతూ అండర్–19 విభాగం ఖోఖోలో వెంకటకావ్య, కబడ్డీలో విక్టోరియ, సాఫ్ట్‌బాల్‌లో జీవన, బేస్‌బాల్‌లో శ్రీలక్ష్మి, మల్లేశ్వరి, రగ్బీలో దీపిక, శ్రీలక్ష్మి, వెంకటకావ్య, స్వప్న, ఫుట్‌బాల్‌లో శ్రీప్రియ, అండర్–17లో త్రోబాల్‌లో విజేతగా నిలిచి ఎంపికై నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి నుంచి 11 మంది విద్యార్థినులు జాతీయ స్థాయికి కూడా ఎంపికై నట్టు వెల్లడించారు. ఈ మేరకు పీఈటీలు చంద్రలేఖ, శాంతకుమారిని వారు అభినందించారు.


రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కండలేరు గురుకుల పాఠశాల విద్యార్థినులు

అభివృద్ధి పనులకు భూమి పూజ

గూడూరురూరల్ : పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వం స్టేడియం వద్ద ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు గురువారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ మైదానానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి నిర్మాణానికి కేటాయించామని, క్రీడాకారుల విన్నపం మేరకు మళ్లీ ఆ స్థలాన్ని అప్పగించామన్నారు. అందులో ప్రహరీగోడ, మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పలువురు నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

అలరించిన ‘అలకలదోపు’

చిట్టమూరు : మల్లాం గ్రామంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన అలకలదోపు కార్యక్రమం భక్తులను అలరించింది. స్వామివారు పరివారంతో రాజ్యాన్ని వదలి పారువేటకు వెళ్లడం, దొంగలు అంతఃపురంలోకి జొరబడి ఆభరణాలు అపహరించడం.. తిరిగి వారిని పట్టుకోవడం తదితర ఘట్టాలను గ్రామస్తులు వివిధ వేషధారణల్లో ప్రదర్శించారు. అనంతరం స్వామివారి కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ చిల్లకూరు సాయికుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.

పద్మనాభరెడ్డికి ఘన నివాళి


పద్మనాభరెడ్డి చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న నేతలు

కోట : విద్యానగర్, కోట క్రాస్ రోడ్డులో నేదురుమల్లి పద్మనాభరెడ్డి చిత్రపటానికి వైఎస్సార్‌సీపీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో చెందోడు సర్పంచ్ దేవారెడ్డి మాధవీ, నాగూర్‌రెడ్డి, ఉపసర్పంచ్ జయచంద్రారెడ్డి ,పరంధామరెడ్డి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.